www.prajaswaramdaily.com

# ప్రజాస్వరం

PRAJASWARAM

తెలుగు దినపత్రిక

మెదక్ | సంపుటి : 17 | సంచిక : 294 | పేజీలు : 4 | వెల : 1

Circulated By : Hyderabad- Medak - Sangareddy - Nalgonda - Warangal - Nizamabad- Vijayawada- Guntur - Vizag - Adilabad- kurnool | గురువారం 04-07-2024



MHR TV

www. mhrtv.com


## కాంగ్రెస్‌లోకి కేశవరావు



ఢిల్లీలో కేశవరావుకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానిస్తున్న ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే

- ఢిల్లీలో పార్టీ పెద్దల సమక్షంలో చేరిక
- త్వరలో ఎంపీ పదవికి రాజీనామా చేసే అవకాశం
- బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్న ఆయన కుమారుడు విప్లవ్
- ఇప్పటికే హస్తం కండువా కప్పుకున్న కూతురు మేయర్ విజయలక్ష్మి

2

## ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై క్రిమినల్ కేసు



బీఎన్ఎస్ యాక్టు కింద కేసు నమోదైన మొదటి ఎమ్మెల్యే

కరీంనగర్ జిల్లా పరిషత్ సమావేశంలో అనుచిత ప్రవర్తన

కలెక్టర్ పమేలాను అడ్డుకుని, బైఠాయింపు

పోలీసులకు జడ్పీ సీఈవో ఫిర్యాదు

2

## జాబ్ క్యాలెండర్‌పై కసరత్తు..






- పబ్లిక్ సర్వీస్ కమిషన్ బిజీబిజీ
- ఉద్యోగాల భర్తీపై రేవంత్ సర్కార్ దృష్టి
- ఎన్నికల హామీ నెరవేర్చడమే ధ్యేయంగా కార్యాచరణ
- వేగంగా, పారదర్శంగా చేపట్టేందుకు చర్యలు
- ఇప్పటికే పలు నోటిఫికేషన్లు విడుదల
- రెండు రోజుల క్రితం ఆర్టీసీలో ఉద్యోగాల ప్రకటన
- డీఎస్సీ పరీక్షల షెడ్యూల్ సైతం రిలీజ్
- విజయవంతంగా గ్రూప్ 1 ప్రిలిమినరీ
- గ్రూప్ 2 పరీక్షను ఆగస్టులో నిర్వహించేందుకు సన్నాహాలు
- ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటైతే మరో ఆరు వేల పోస్టులతో నోటిఫికేషన్

**హైదరాబాద్, జూలై 3, (ప్రజాస్వరం) :** ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు శుభవార్త. రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించటంతో వార్షిక జాబ్ క్యాలెండర్ తయారీ పనిలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిమగ్నమైంది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో.. నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే పలు నోటిఫికేషన్లు విడుదల కాగా, ప్రజా రవాణాలో కీలక పాత్ర పోషిస్తున్న ఆర్టీసీలో దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఇప్పటికే ఆర్టీసీలో 43 వేల మంది పనిచేస్తుండగా, తాజాగా మంగళవారం 3035 పోస్టుల భర్తీకి కొత్త నోటిఫికేషన్ విడుదల చేసింది. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణ పథకాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న కారణంగా.. ఈ నోటిఫికేషన్ లోని డ్రైవర్, శ్రామిక్, డిప్యూటీ సూపరింటెండెంట్ (మెకానిక్), డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్) తదితర ఉద్యోగాలను వీలున్నంత త్వరగా భర్తీ చేసి మరింత మెరుగైన ప్రయాణ సేవలను అందించాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. దీనికి కొనసాగింపుగా ఆగస్టులో మరో 6000 ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం పచ్చజెండా ఊపనుంది. గతంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన జాబ్ క్యాలెండర్ తో పాటు గ్రూప్ 2, 3 పోస్టులు పెంచాలని నిరుద్యోగులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. దీంతో వీలున్నంత వేగంగా, పారదర్శకంగా ఉద్యోగాల భర్తీ నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇదే సమయంలో ఇప్పటికే రాత పరీక్ష దశలో ఉన్న నియామక ప్రక్రియను త్వరలోనే పూర్తి చేసి ఫలితాలు ప్రకటించేలా రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు సూచనలు చేస్తోంది. గతంలో విడుదలైన నోటిఫికేషన్లకు సంబంధించి రాత పరీక్షల దశలో ఉన్నవాటిపై ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రస్తుతం గ్రూప్ 4 పరీక్ష పూర్తై, అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన మిగతా 2 లో..

## ఘోర రోడ్డు ప్రమాదం

- పూణె వద్ద టైరు పేలి కారు బోల్తా..
- రాష్ట్రానికి చెందిన ఐదుగురు యువకులు దుర్మరణం
- రాజస్థాన్ అజ్మీర్ దర్గాకు వెళ్లి వస్తుండగా యాక్సిడెంట్

2




## మీరు చరిత్రలో నిలిచిపోతారు

- ఐదేండ్లు ప్రజలకు ఎంతో సేవ చేశారు
- కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు
- జడ్పీటీసీ, ఎంపీటీసీలకు సన్మానం

2



## పర్యావరణాన్ని పరిరక్షించాలి




ఖమ్మం జిల్లా సతుపల్లి డివిజన్ లంకపల్లిలోని గొల్లగూడెంలో వనమహోత్సవంలో పాల్గొన్న మంత్రులు శ్రీనివాస రెడ్డి, కొండా సురేఖ

- మొక్కలు నాటి సంరక్షించాలి
- ఇంటింటికీ పంపిణీ చేయాలి
- రోడ్లకు ఇరువైపులా పెంచాలి
- ట్రాన్స్ ప్లాంట్ టెక్నాలజీని వినియోగించుకోవాలి
- మంత్రులు శ్రీధర్ బాబు, శ్రీనివాస రెడ్డి, కొండా సురేఖ
- పెద్దపల్లి, ఖమ్మం జిల్లాల్లో వన మహోత్సవం ప్రారంభోత్సవం
- రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యేలు, అధికారులు

2



## రాజ్యాంగమే మార్గదర్శకం



- ప్రజలు మూడో సారి మమ్మల్ని ఆశీర్వదించారు
- రాష్ట్రపతి ప్రసంగం ఎంతో ప్రేరణ కలిగించింది
- రైతు సంక్షేమమే మాకు ప్రధానాంశం
- రాజ్యసభలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రసంగం

2

## చర్లపల్లి నుంచి ఖైదీలు విడుదల



- జీవిత ఖైదు అనుభవిస్తున్న 213 మందికి క్షమాభిక్ష
- తమవారిని తీసుకెళ్లేందుకు వచ్చిన కుటుంబసభ్యులు
- జైలు ప్రాంగణంలో ఉద్వేగ భరిత వాతావరణం
- సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు

2

# మీరు చరిత్రలో నిలిచిపోతారు

◆ ఐదేండ్లు ప్రజలకు ఎంతో సేవ చేశారు
◆ మీ అందరినీ కాపాడుకుంటాం
◆ కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు
◆ కాలిపోయిన మోటార్లు, ఇన్వర్టర్ల కాలం వచ్చింది
◆ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు
◆ జడ్పీటీసీ, ఎంపీటీసీలకు సన్మానం



జడ్పీటీసీ, ఎంపీటీసీలను సన్మానిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు

**సిద్దిపేట, జులై 3 (ప్రజాస్వరం) :** 'పదవికి విరమణ కానీ ప్రజాసేవకు కాదు. ఐదు సంవత్సరాలుగా ఎంతో కష్టపడుతూ ప్రజలకు సేవ చేసే భాగ్యం మీకు కలిగింది'. అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో సిద్దిపేట అర్బన్ రూరల్ నారాయణరావు పేట నంగునూరు మండల జడ్పీటీసీ, ఎంపీటీసీల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మీ హయాంలో చరిత్ర లో నిలిచి పోయే పనులు ఎన్నో జరిగాయి. పదవిలో ఉన్నప్పుడు ఊరికి ఎంత బాగా పని చేశామనేది శాశ్వతంగా నిలిచిపోతుంది. ముందు ముందు మీకు మరిన్ని మంచి అవకాశాలు రావాలని కోరుకుంటున్నాను. అందరినీ కాపాడుకుంటాను, సముచిత స్థానం కల్పిస్తాను. పదవి ఉన్నా లేకపోయినా సమాన గౌరవం ఉంటుంది. మీ హయాంలో నే సాగునీటి కల సాకారం అయింది. గ్రామాల్లో పచ్చటి చెట్లతో స్వాగత తోరణలు స్వాగతం పలికేవి. నేడు చెత్త కుప్పలు స్వాగతం పలుకుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్ కష్టాలు. కాలిపోయిన మోటార్లు, ఇన్వర్టర్స్ కాలం వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో పరిపాలన మొద్దు నిద్రలో ఉంది. ప్రాధాన్యత లేని పాలన ఉంది. కొత్త ప్రభుత్వంలో ఇప్పటివరకు గ్రామపంచాయతీలకు ఒక రూపాయి నిధులు కూడా మంజూరు చేయలేదు. పంచాయతీ సెక్రటరీలు, స్పెషల్ ఆఫీసర్లు తమ సొంత డబ్బులతో గత ఆరు నెలలుగా పరిపాలన లాక్కొ స్తున్నారు. ఇప్పుడు వారు కూడా చేతులెత్తేయడంతో కొన్ని గ్రామాలలో చెత్త సేకరణ, పారిశుధ్యం నిలిచిపోయింది. కాంగ్రెస్ కు ఓటు వేసిన పాపాన ఆత్మహత్య శరణ్యం అనే దుస్థితి లో రైతులు ఆందోళనలో ఉన్నారు. సెల్ఫీ వీడియో తీసుకుంటూ ప్రభాకర్ అనే రైతు ఆత్మహత్య చేసుకోవడం బాధకరమైన విషయం. బీఆర్ ఎస్ ప్రభుత్వం లో నమ్మకం. భరోసా ఉండే. 24 గంటల కరెంట్, కాలంతో పని లేకుండా కాళేశ్వరం నీళ్లు అందుతాయ్ పంట వేద్దాం అనే నమ్మకం రైతుల్లో ఉండే. పంట వేద్దాం అంటే నీళ్లు లేవు రావు అనే ఆందోళనలో రైతులు ఉన్నారని అన్నారు.

మరికొన్ని గ్రామాలలో గత ఏడు నెలలుగా గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు అందడం లేదు. రైతులకు దున్నకాలు, వరి నాట్లకు, ఎరువులకు ఉపయోగపడేలా రైతు భరోసా డబ్బులు ఉండాలి. కానీ ఇప్పటివరకు రైతులకు రైతు భరోసా డబ్బులు రాలేదు. రైతుబంధు డబ్బులలో కోత విధించేందుకే కాలయాపన చేస్తున్నారు. కోత విధించిన సరే ఇచ్చే రైతు బంధు ఇవ్వాలి కదా. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముచ్చట లేదు. సర్కారు దవాఖానల్లో మందులు లేక బయట మెడికల్ షాప్లకు చిట్టీలు రాస్తున్నారు. కేసీఆర్ కిట్ న్యూట్రిషన్ కిట్ బందు పెట్టిండ్రు. కాలం కాక, కాళేశ్వరంలో నీళ్లు నింపుతారో లేదో తెలియక రైతులు వరి నారు పోయలేదు గతంలో కేసీఆర్ మీద నమ్మకంతో మొగులు వైపు చూడకుండా వరి నారు పోసేవారు. పెన్షన్లు కూడా సరైన సమయంలో రావడం లేదు ఇప్పటికే రెండు నెలల పింఛన్ పెండింగ్ లో ఉన్నాయి. ప్రభుత్వం ఏర్పడ్డ ఏడు నెలలకే ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరు వచ్చే ప్రభుత్వం మనదే. ప్రతి ఒక్కరూ ప్రజలలో ఉండి సేవ చేస్తే మళ్లీ మీరే గెలిచి ఉన్నత పదవులు పొందే అవకాశం ఉందని అన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించాలి

- మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలి
- ఇంటింటికీ పంపిణీ చేయాలి
- రోడ్లకు ఇరువైపులా పెంచాలి
- ట్రాన్స్ ప్లాంట్ టెక్నాలజీని వినియోగించుకోవాలి
- మంత్రులు శ్రీధర్ బాబు, శ్రీనివాస రెడ్డి, సురేఖ
- పెద్దపల్లి, ఖమ్మం జిల్లాల్లో వనమహోత్సవం ప్రారంభోత్సవం
- రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యేలు, అధికారులు

**పెద్దపల్లి ప్రతినిధి, జులై 3 (ప్రజాస్వరం):** వన మహోత్సవం కార్యక్రమం క్రింద జిల్లాలో నాటిన ప్రతి మొక్క సంరక్షణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, మొక్కల పెంపకం, సంరక్షణలో నాణ్యత పెరగాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పెద్ద కల్వలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, మునిసిపల్ చైర్ పర్సన్ మమతా రెడ్డి లతో కలిసి మొక్కలు నాటి వన మహోత్సవం కార్యక్రమాన్ని జిల్లాలో ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత , మొక్కల పెంపకం, పచ్చదనం ప్రాముఖ్యత విద్యార్థి దశ నుంచే పిల్లలకు తెలియాలనే ఉద్దేశ్యంతో కళాశాల వద్ద వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని అధికారులు జవాబుదా రీతనంతో పూర్తి చేయాలని మంత్రి సూచించారు. మొక్కల పెంపకం చాలా మంచి ఆలోచన అని, దీనివల్ల అనేక లాభాలు ఉంటాయని తెలిపారు. ఆలోచన బాగా ఉన్న ఆచరణ సరిగ్గా లేకపోతే ఆశించిన ఫలితాలు దక్కవని, పటిష్ట కార్యాచరణతో వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మొక్కలను నాటడంలో పెద్ద లక్ష్యాలను ఏర్పాటు చేసుకోకుండా, తక్కువ మొక్కలు నాటినప్పటికీ వాటిని వంద శాతం సంరక్షించాలని అన్నారు. ఇంటింటికి పంపిణీ చేసే మొక్కలు, రోడ్డుపై నాటే మొక్కల లెక్కలు పక్కాగా ఉండాలని అన్నారు. పెద్దపల్లి, గోదావరిఖని ప్రాంతాల్లో అవసరమైన మేర మొక్కలు నాటి వాటి సంర క్షణకు చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ప్రభుత్వం నాటుతున్న మొక్కలు, ఇండ్లకు పంపిణీ చేస్తున్న మొక్కల ఆడిట్ నిర్వహించాలని అన్నారు.

మొక్కల పంపిణీ పూర్తి చేసిన తర్వాత రెగ్యులర్ గా ఇంటింటికి సర్వే నిర్వహిస్తూ ఆ మొక్కల స్థితిగతులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో ప్రజలకు అవసరమైన పూల మొక్కలు, ఇతర మొక్కలు కుండీలలో పెంచే విధంగా అందించే అవకాశాలు పరిశీలించాలని మంత్రి అధికారులకు సూచిం చారు. మన జిల్లాలో ఉన్న ఎన్టీపీసీ, ఆర్. ఎఫ్ సీఎల్, సింగరేణి, కేశోరాం సిమెంట్, రైస్ మిల్లులు, మొదలగు పరిశ్రమలు వాటి పరిధిలో పెద్దఎత్తున మొక్కలు నాటి సంరక్షించేలా చూడా లని అన్నారు. పచ్చదనం పెంచేందుకు చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమాన్ని ఉద్యమంలా కొన సాగించాలని, రాజకీయాలకతీతంగా అందరినీ కలుపుకొని పనిచేయాలని, ఆర్అండ్ బీ



పెద్దపల్లి జిల్లా పెద్ద కల్వలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మొక్క నాటుతున్న మంత్రి శ్రీధర్

శాఖ ప్రణాళికలు దృష్టిలో పెట్టుకుని రోడ్డుకు ఇరు వైపులా కొంచెం స్థలం విడిచిపెట్టి మొక్కల పెంపకం చేపట్టాలని మంత్రి సూచించారు. అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం చెట్లను నరికి వేయకుండా ట్రాన్స్ ప్లాంట్ చేసే టెక్నాలజీ అందుబాటు లోకి వచ్చిందని దీనిని పూర్తిస్థాయిలో వినియోగించు కోవాలని మంత్రి సూచించారు.

మొక్కల పెంపకం ప్రాముఖ్యతను ఇంటింటికి తిరిగి వివరించి ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో ఏ.సి.పి. క్రిష్ణ, పెద్దపల్లి మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్, జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, డీఆర్డీవో రవీందర్, జెడ్పీ సీఈఓ. నరేందర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జడ్పీటీసీ రామ్మూర్తి, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**వన మహోత్సవాన్ని ప్రారంభించిన మంత్రి కొండ సురేఖ**

**ఖమ్మం జులై 3 (ప్రజాస్వరం) :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి డివిజన్ లంకపల్లిలోని గొల్లగూడెం గ్రామంలో అటవీ, పర్యా వరణ శాఖ మంత్రి కొండా సురేఖ వన మహోత్సవం కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి అధి కారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రభుత్వ శాఖల ఆధ్వ ర్యంలో రావి, వెదురు, యేగిస, మర్రి, చిందుగ, నేరేడు, యేరుమద్ది, ఉసిరి, చింత, వేప తదితర 20.02 కోట్ల మొక్కలను నాటనున్నట్టు తెలిపారు. ఇవ్వాల్టి నుంచి రాష్ట్రవ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభమయిందన్నారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు బుధవారం ఉదయం మంత్రి సురేఖ, హెలికాప్టర్ లో సత్తుపల్లికి బయలుదేరారు. కార్యక్రమం తర్వాత జేవీఆర్ డిగ్రీ కాలేజీలో పబ్లిక్ అవేర్ నెస్ మీటింగ్, ర్యాలీలో మంత్రి పాల్గొన్నారు.



సత్తుపల్లిలో మంత్రి కొండా సురేఖకు పూల మొక్కతో స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ శ్రేణులు

# జాబ్ క్యాలెండర్ పై కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతోంది. గతంలో రద్దైన గ్రూప్ 1 నోటిఫికేషన్ కు మరిన్ని పోస్టులు కలిపి కొత్త ప్రభుత్వం కొత్త నోటిఫికేషన్ విడుదల చేసి, ప్రిలిమినరీ పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగనున్నట్లు కమిషన్ ప్రకటించింది. అలాగే, డీఎస్సీ పరీక్షల షెడ్యూల్ కూడా విడుదలైంది. గ్రూప్ 2 పరీక్షను ఆగస్టులో నిర్వహించేందుకు కమిషన్ సన్నాహాలు చేస్తోంది. గతంలో ప్రశ్నపత్రాల లీకేజీతో రద్దైన డీఈవో లాంటి పరీక్షలు జరుగుతున్నాయి. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ పరీక్షలు పూర్తయ్యాయి. గురుకులాలకు సంబంధించి అన్ని ప్రక్రియలు పూర్తయి పోస్టింగ్ ల కోసం అభ్యర్థులు ఎదురు చూస్తున్నారు. ఆ ప్రక్రియను కూడా త్వరలోనే పూర్తి చేయను న్నారు. ఈ పెండింగ్ నోటిఫికేషన్లు అన్నీ పూర్తై వీటి ఫలితాలు ప్రకటించగానే కొత్త నోటిఫికేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం భావి స్తోంది. రాబోయే అసెంబ్లీ సమావేశాల నాటికి జాబ్ క్యాలెం డర్ తో పాటు కొత్త నోటిఫికేషన్ల మీద ప్రభుత్వం ఒక క్లారిటీకి రానుంది.

నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడె న్షియల్ స్కూల్ ఏర్పాటుకు ప్రకటన చేసింది. కొడంగల్, మధిర నియోజకవర్గాల్లో 20 ఎకరాల విస్తీర్ణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ, మైనారిటీ గురుకులాలన్నింటినీ ఒకే ప్రాంగణంలో ఏర్పాటు చేయ నున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఈ క్యాంపస్ లు అందుబాటులోకి వస్తే.. ఇప్పుడున్న గురుకులాల సిబ్బందికి తోడు మరో 4 వేల మంది అవసరం కావచ్చు. వీటికి ఖాళీగా ఉన్న మరో 2 వేల ఉద్యోగాలు కలిపి.. మొత్తం 6 వేల పోస్టులతో నోటిఫికేషన్ వేయాలని ప్రభుత్వం భావిస్తోంది.



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

# ఘోర రోడ్డు ప్రమాదం

◆ పూణె వద్ద టైరు పేలి కారు బోల్తా..
◆ రాష్ట్రానికి చెందిన ఐదుగురు యువకులు దుర్మరణం
◆ రాజస్థాన్ అజ్మీర్ దర్గాకు వెళ్లి వస్తుండగా యాక్సిడెంట్

**పుణె, సంగారెడ్డి, జులై 3 (ప్రజాస్వరం) :** మహారాష్ట్రలోని పూణె శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో తెలంగాణకు చెందిన ఐదుగురు యువకులు మృతిచెందారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ కు చెందిన ఆరుగురు యువకులు అజ్మీర్ దర్గా సందర్శనకు వెళ్లారు. ఇంటికి తిరిగి వస్తుండగా పూణె శివారులో ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. మృతులను మహబూబ్ ఖురేషి, ఫిరోజ్, ఖురేషి, రఫిక్, ఫిరోజ్ కురేషి, మజీద్ పటేల్ గా గుర్తించారు.

**నారాయణ్ ఖేడ్ చేరుకున్న మృతదేహాలు**

పూణె రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఐదుగురు యువకుల మృతదేహాలు నారాయణఖేడ్ చేరుకున్నాయి. ఫిరోజ్ మృతదేహం కంగ్టి, సయ్యద్ మృతదేహం హైదరాబాద్ కి తరలించారు. యువకుల మృతదేహాలు చూసి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు బోరున విలపించారు. మంగళవారం పూణె లో రోడ్డు ప్రమాదంలో ఐదుగురు యువకులు మృతి చెందారు. గత నెల జూన్ 30న రాజస్థాన్ లోని అజ్మీర్ దర్గా దర్శనానికి కారులో ఆరుగురు స్నేహితులు వెళ్లారు. దర్శనం అనంతరం తిరిగివస్తుండగా భీగ్వాన్ వద్ద కారు టైరు పేలడంతో వాహనం బోల్తా కొట్టింది. ప్రమాదంలో ఫిరోజ్, మహబూబ్, రఫిక్, ఫిరోజ్, సయ్యద్ అమర్ మృతి చెందగా మరో యువకుడు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నాడు.

# కాంగ్రెస్‌లో చేరిన కేకే

- ఢిల్లీలో పార్టీ పెద్దల సమక్షంలో చేరిక
- త్వరలో ఎంపీ పదవికి రాజీనామా..!

**ఢిల్లీ, జులై 3 :** బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు కే కేశవరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం ఢిల్లీలో ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, ఇండియా కూటమి విపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ చార్జి దీపామున్షి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చు కున్నారు. ఈ సందర్భంగా త్వరలోనే ఆయన ఎంపీ పదవికి రాజీనామా చేయనున్నట్టు సమా చారం. 2020లో బీఆర్ఎస్ నుంచి కేశవరావు రాజ్య సభకు ఎన్నికయ్యారు. ఇంకా రెండేళ్లకుపైగా పదవి కాలం ఉంది. అయితే రాజీనామా చేయడం వల్ల వచ్చే ఉప ఎన్నిక ద్వారా ఆయన మళ్లీ రాజ్యసభకు ఎన్నికయ్యే అవకాశం ఉంది. ఆ షరతు మీదనే ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అంటున్నారు. కేకే కుమార్తె, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి ఇప్పటికే కాంగ్రెస్ లో చేరారు. కేకే కుమారుడు విప్లవ్ బీఆ ర్ఎస్‌లోనే కొనసాగుతున్నారు. కేకే స్వతహాగా కాంగ్రెస్ నేత. ఆయన పలుమార్లు పీసీసీ చీఫ్ గా పని చేశారు. ప్రత్యక్ష ఎన్నికల్లో ఒక్క సారే గెలిచారు. తర్వాత ఎప్పుడూ ఎన్నికల్లో పోటీ చేయాలన్న ప్రయ త్నం కూడా చేయలేదు. తెలంగాణ ఉద్యమం తర్వాత తెలంగాణ ఏర్పాటు తర్వాత పరిస్థితి మారిపోవడం.. కాంగ్రెస్ బలహీనపడటంతో ఆయన బీఆర్ఎస్ లో చేరారు. ఆయనకు మంచి పదవి ఇచ్చి.. కేసీఆర్ ప్రాధాన్యం ఇచ్చారు. ఇప్పుడు బీఆర్ఎస్ అధికారం పోగానే ఆయన పార్టీ మారిపోయారు. పార్టీ మారా లని నిర్ణయించుకున్న తర్వాత తెలంగాణ ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి బంజారాహిల్స్ లోని కేశవరావు నివా సానికి వెళ్లి ఆయనతో భేటీ అయి పార్టీలోకి ఆహ్వానిం చారు. గత మార్చిలో ఈ ఆహ్వానం ఇచ్చారు. తర్వాత పార్లమెంట్ ఎన్నికలు ఉండంతో చేరిక ఆగిపోయిం ది. ఆయన కుమార్తె మాత్రం కాంగ్రెస్ లో చేరిపోయా రు. ఇప్పుడు ఆయన బీఆర్ ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ లో అధికారికంగా చేరకపోవడంతో సమస్య అయింది. ఇప్పుడు ఎమ్మెల్యేల బలం కూడా ఉన్నందు న రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన వెంటనే ఉపఎన్నికల్లో మరోసారి పదవి పొందవచ్చన్న నమ్మ కంతో రాజీనామాకు సిద్ధమయ్యారు.



ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, ఇండియా కూటమి విపక్ష నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి , రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ చార్జి దీపామున్షి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన ఎంపీ కేశవరావు

# గాలి వానలకు కూలిన బ్రిడ్జి

**భూపాలపల్లి జులై 3 (ప్రజాస్వరం):** ముత్తారం మండలం ఓడేడ్, భూపాల్ పల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి గ్రామాల మధ్య మానేరువాగుపై గడ్డర్లు మరోసారి కూలాయి. దాదాపు తొమ్మిదేళ్లుగా నత్తనడకన సాగుతున్న వంతెన నిర్మాణంలో నాణ్యతలోపం మరోసారి వెల్లడైంది. మంగళవారం సాయం త్రం భారీగా వీచిన గాలులకు గర్మిళ్ల పల్లి వైపు వంతెన 17, 18 నంబరు పిల్లర్లపై ఐదు గడ్డర్లు పెద్ద శబ్దంతో కింద పడ్డాయని స్థానికులు తెలిపారు. గాలి దుమారం రావడంతోనే గడ్డర్లు కూలిపోయి నట్లు ప్రాథమి కంగా తెలుస్తోందని పెద్దపల్లి జిల్లా ఆర్ఎండ్ బీ ఇన్ చార్జి అధికారి, ఈఈ నర్సింహా చారి పేర్కొన్నారు. అధికారులను క్షేత్రస్థాయికి పంపి ఘటనకు గల కారణాలు తెలుసుకుంటున్నామని చెప్పా రు. 2016 ఆగస్టులో సుమారు రూ.49 కోట్ల అంచనా వ్యయంతో వంతెన పనులు ప్రారంభించారు. నిర్మాణ సమయంలో పలు మార్లు వచ్చిన వరదలకు సామగ్రి దెబ్బతినడం, గుత్తేదారులు మారడంతో పనులు ఆలస్యమ య్యాయి. రెండేళ్లుగా వాగు ఉధృతంగా ప్రవహించడం తో గడ్డర్లకు సపోర్టుగా ఉన్న చెక్కలు దెబ్బతి న్నాయి. దీంతో ఈ ఏడాది ఏప్రిల్ 22న అర్ధరా త్రి గాలి దుమారానికి 1,2 నంబరు పిల్లర్లలో మూడు గడ్డర్లు కింద పడ్డాయి. భూపాలపల్లి మీదుగా పెద్దపల్లి జిల్లా కు వెళ్లాలంటే సుమారు 100కిలోమీటర్లు ప్రయాణించాలి. అలా కాకుండా బ్రిడ్జి పూర్తైతే కేవలం 30 కిలోమీటర్ల దూరానికి తగ్గిపోతుం ది. ప్రత్యామ్నాయంగా వాగు గుండా మట్టి రోడ్డు నుంచి ప్రజలు రాకపోకలు కొనసాగి స్తున్నా.. వర్షాకాలం కొట్టుకుపోతుండడంతో ఇబ్బందులు తప్పడం లేదు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై క్రిమినల్ కేసు

**కరీంనగర్ జులై 3 (ప్రజాస్వరం) :** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై క్రిమినల్ కేసు నమోదయింది. బీఎన్ఎస్ యాక్టులో కేసు నమోదు అయిన మొట్టమొదటి ఎమ్మెల్యే అయన. మంగళవారం నాడు జిల్లా పరిషత్ సమావేశంలో ఎమ్మెల్యే వ్యవహరించిన తీరుపై జడ్పీ సీఈవో ఫిర్యాదు చేశారు. కలెక్టర్ పమేలా సత్పతి బయటికి వెళ్ళే సమయంలో ఎమ్మెల్యే కౌషిక్ రెడ్డి అడ్డుకుని బైఠాయించిన విషయం తెలిసిందే. ఈ మేరకు భారత్ న్యాయ్ సంహిత యాక్ట్ ప్రకారం సెక్షన్ 221,126 (2} కేసు నమోదు అయింది. బీఎన్ఎస్ చట్టం అమలులోకి వచ్చిన రెండవ రోజే కౌశిక్ రెడ్డి పై నమోదు అయింది.

# చర్లపల్లి నుంచి ఖైదీలు విడుదల



**మేడ్చల్ జులై 3 (ప్రజాస్వరం) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జీవిత ఖైదు అనుభవిస్తున్న అర్హులైన 213 మంది జీవిత ఖైదీలకు క్షమాభిక్ష దొరికింది. హైదరాబాద్ చర్లపల్లి కేంద్ర కారాగారంలో 213 మంది ఖైదీలను విడుదల చేసారు. వారికి మార్గదర్శకం మరియు ఉపాధి కల్పనపై అవగాహన కల్పించి ఉద్యోగ మేళా కార్యక్రమాన్ని జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా ఏర్పాటు చేశారు. చర్లపల్లి జైలు నుండి 61, ఓపెన్ ఎయిర్ జైలు నుంచి 31 మంది ఖైదీలు విడుదల అయ్యారు. కార్యక్రమంలో ఐజీ వై.రాజే ష్, డీఐజీలు మురళీ బాబు, శ్రీనివాసరావు, చర్లపల్లి జైలు సూపరిండెంట్ సంతోష్ రాయ్, ఓపెన్ జైలు సూపరిండెంట్ సమ్మయ్య, చంచల్ గూడ సూపరిం డెంట్ శివకుమార్ గౌడ్, చర్లపల్లి జైలు అధికా రులు, ఖైదీలు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రాజ్యాంగమే మార్గదర్శకం

**న్యూఢిల్లీ, జులై 3:** రాజ్యసభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలుచేశారు. మూడో సారి ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఎన్నుకుని.. ప్రజలు గొప్ప నిర్ణయం తీసుకున్నారంటూ పేర్కొన్నారు. ప్రజల నిర్ణయాన్ని తక్కువచేసి చూపే ప్రయత్నం చేస్తున్నారంటూ కాంగ్రెస్ సహా విపక్షాలపై మండిపడ్డారు. తమ పాలనకు పదేళ్లు ముగిశాయి, ఇంకా 20ఏళ్లు మిగిలి ఉందంటూ మోదీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంలో భాగంగా రాజ్యసభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు. రాష్ట్రపతి ప్రసంగం దేశప్రజలకు ప్రేరణ కలిగించింది.. దశాబ్దాల తర్వాత దేశంలోని ప్రజలు వరుసగా మూడోసారి సేవ చేసే అవకాశాన్ని కల్పించార ని మోదీ అన్నారు. ఈ సందర్భంగా రాజ్యస భలో రచ్చ చోటుచేసుకుంది. విపక్షాల నినాదా ల మధ్యనే ప్రధాని మోదీ ప్రసంగించారు. తమ విజయాన్ని చూసి కాంగ్రెస్ ఓర్వలేకపోతోందని.. దేశ ప్రజలు మమ్మల్ని పెద్దమనసుతో ఆశీర్వదించారంటూ ప్రధాని మోదీ పేర్కొన్నారు. తమపై విషప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టారని.. అంబేద్కర్ రాజ్యాంగం వల్లే తనలాంటి సామాన్యులు పార్లమెంట్ దాకా రాగలుగుతున్నారన్నారు. రాజ్యాంగం అంటే ఆర్టికల్స్ సమ్మిళితం మాత్రమే కాదు.. రాజ్యాంగంలో ప్రతీవాక్యం మహత్తరమైనది.. రాజ్యాంగం మనందరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తి విలువైనదని.. దీపస్తంభంలా పనిచేస్తుందన్నారు. నవంబరు 24న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకోవాలని నిర్ణయించినప్పుడు ఇక్కడ రాజ్యాంగాన్ని ప్రదర్శిస్తున్న వారు వ్యతిరేకించారంటూ విపక్షాలపై మండిపడ్డారు.ఈ ఎన్నికల ఫలితాలు పదేళ్ల ప్రగతికి నిదర్శనమే కాదు.. రాబోయే కాలంలో జరిగే అభివృద్ధికి ఈ ఫలితాలు సంకేతమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రాబోయే ఏదేళ్లలో ఎన్నో నిర్ణయాలు తీసుకుంటామని.. రాబోయే కాలంలో మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని ప్రధాని మోదీ అన్నారు. ఇది ప్రతి ఒక్కరిపై ప్రభావం చూపుతుందని.. ప్రతి తరగతికి అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇది మాత్రమే కాదు, మూడవ స్థానానికి రావడం ప్రపంచ స్థాయిలో అపూర్వమైన మార్పులను కూడా తీసుకువస్తుందన్నారు.ప్రభుత్వంపై కాంగ్రెస్ నేతలు విమర్శలు చేస్తున్నారని.. రిమోట్ ప్రభుత్వాన్ని నడపడం కాంగ్రెస్ కు అలవాటు అంటూ ప్రధాని మోదీ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఆటో మోడ్ ప్రభుత్వాన్ని కోరుకుంటోంది.. రిమోట్ ప్రభుత్వాన్ని నడపడం ఆ పార్టీకి అలవాటైందంటూ చురకలంటించారు.పెద్దల సభను విపక్షాలు అవమానిస్తున్నాయని.. ఓడినా వారి బుద్ధి మారలేదని మోదీ ఆగ్రహం వ్యక్తంచేశారు. 140 కోట్ల భారతీయులను విపక్షం మోసం చేసిందన్నారు. చర్చలో పాల్గొనే ధైర్యం లేక విపక్షాలు వాకౌట్ చేశాయని ఫైర్ అయ్యారు. నిజాలు చెబుతుంటే విపక్షాలు ఓర్వలేకపోతున్నాయని తెలిపారు. పంటల కొనుగోళ్లలో ఎన్నో రికార్డులు సృష్టించామ న్నారు. ఎంఎస్ పీ లో కూడా రికార్డు కొనుగోళ్లు జరిగాయని, రైతులకు సాధికారత కల్పించేందుకు కృషి చేస్తున్నామని మోదీ తెలిపారు. రైతు సంక్షేమమే మా ప్రణాళికలో ప్రధానాంశమని, రైతులను ఇబ్బందులకు గురిచేయడానికి తాము ఎప్పుడూ అనుమతించలేదంటూ పేర్కొన్నారు.

**విపక్షాలపై చైర్మన్ ధన్కర్ ఫైర్..**

రాజ్యసభలో ప్రధాని మోదీ విపక్షాల నినాదాల మధ్యనే ప్రసంగించారు. మోదీ ప్రసంగిస్తుండగా నే విపక్షాలు వాకౌట్ చేశారు. విపక్షాల వాకౌట్, సభ్యుల తీరుపై రాజ్యసభ చైర్మన్, ఉపరాష్ట్రపతి ధన్కడ్ సైతం ఆగ్రహం వ్యక్తంచేశారు. విపక్షాలు రాజ్యాంగాన్ని అవమానిస్తున్నాయని మండిపడ్డారు.




# పరిషత్‌లలో ప్రత్యేక పాలన

**మెదక్, జూలై 03 (ప్రజాస్వరం) :** జిల్లా, మండల పరిషత్‌లలో ప్రత్యేక అధికారుల పాలనకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే సర్పంచుల పదవీ కాలం ముగియడంతో గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక పాలన కొనసాగుతోంది. ఇక బుధవారం మండల పరిషత్ అధ్యక్షులు, ఎంపీటీసీల పాలన ముగిసింది. గురువారం జిల్లా పరిషత్ ఛైర్మన్లు, జెడ్పీటీసీల పదవీకాలం ముగియనుంది. దీంతో మండల, జిల్లా పరిషత్‌లలో ప్రత్యేక పాలన అనివార్యమైంది. ఇప్పటికిప్పుడు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపే అవకాశం లేకపోవడంతో రోజువారీ కార్యక్రమాల నిర్వహణ కోసం ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమిస్తోంది. ఈ క్రమంలోనే మండల పరిషత్‌లకు ప్రత్యేక అధికారులుగా జిల్లా స్థాయి అధికారులను నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. నేటి నుంచి విధుల్లో చేరాలని స్పెషల్ ఆఫీసర్లకు ఆదేశాలు జారీ చేసింది. జిల్లా పరిషత్‌లకు సైతం ఆయా జిల్లా కలెక్టర్ లేదా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ) ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. పరిషత్‌లో స్పెషల్ ఆఫీసర్లు శుక్రవారం నుంచి విధుల్లో చేరనున్నారు. దీనిపై గురువారం ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన రానుంది.

**ఐదేళ్లలో తమదైన ముద్ర**

స్థానిక సంస్థలకు చివరిసారిగా 2019లో ఎన్నికలు జరిగాయి. మండల పరిషత్ కు ఎన్నికైన ఎంపీటీసీలు 2019 జూలై 4 న పదవీ బాధ్యతల ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో బుధవారంతో ఎంపీటీసీల ఐదేళ్ల పదవీకాలం ముగిసింది. ఆయా జిల్లా పరిషత్ కు ఎన్నికైన జడ్పీటీసీలు 2019 జూలై 5న పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. వీరి ఐదేళ్ల పదవి కాలం గురువారంతో ముగిసిపోనుంది. జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు ఐదేళ్లపాటు పదవిలో కొనసాగారు. తమ ప్రాదేశిక నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిలో భాగస్వాములు అయ్యారు. కొందరు జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు రాజకీయంగా తమదైన ముద్రవేశారు. ఎంపీటీసీల పదవీ కాలం ముగిసిపోవడంతో ఆయా మండలాల్లోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీలకు ఆత్మీయ వీడ్కోలు జరిగింది. ఆయా జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా స్థాయి అధికారులను మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్ గా నియమించాలని ఆదేశిస్తూ ప్రభుత్వం బుధవారం జీవో జారీ చేసింది. జిల్లా పరిషత్ ఛైర్మన్లు, జడ్పీటీసీల పదవీకాలం గురువారంతో ముగిసిపోనుంది. ఈ నేపథ్యంలో కొన్ని జిల్లా పరిషత్ లలో బుధవారం జెడ్పీటీసీల ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం జరిగింది. మరికొన్ని జిల్లా పరిషత్ లలో గురువారం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం జరగనుంది. గతంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ ల పదవీకాలం ముగిసిన సమయంలో ఎన్నికలు జరగకపోతే స్పెషల్ ఆఫీసర్ గా కలెక్టర్ కు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ఈసారి ఆయా జిల్లాలో ప్రత్యేకంగా స్థానిక సంస్థలకు అదనపు కలెక్టర్ ఉన్నందున జడ్పీ ఛైర్మన్ స్పెషల్ ఆఫీసర్ గా అదనపు కలెక్టర్ ను నియమించే అవకాశం కూడా లేకపోలేదని తెలుస్తుంది.

- ముగిసిన ఎంపీపీలు, ఎంపీటీసీల పదవీకాలం
- నేటి నుంచి మండల పరిషత్‌ల్లో విధుల్లోకి స్పెషలాఫీర్లు..
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- జూలై 4తో ముగియనున్న జిల్లా పరిషత్, జెడ్పీటీసీల పాలన
- 5 నుంచి జడ్పీల్లో ప్రత్యేకాధికారుల చేతుల్లోకి పగ్గాలు..
- స్పెషల్ ఆఫీసర్‌గా కలెక్టర్ లేదా ఏసీలకు బాధ్యతలు ?
- స్థానిక సంస్థల ఎన్నికలపై రాని స్పష్టత
- రిజర్వేషన్లు, కులగణన తర్వాతే ఎలక్షన్స్ !




**రిజర్వేషన్లు, కులగణన తర్వాతే..**

లోక్‌సభ ఎన్నికలు ముగిసిన తర్వాత సర్పంచ్, మండల, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహిస్తారని అంతా భావించారు. కానీ వివిధ కారణాలతో వాయిదా పడ్డాయి. బీసీ కులగనణ ఆధారంగా స్థానిక సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ఖరారు చేయాల్సి ఉంది. ప్రభుత్వం ఇప్పటికిప్పుడు ఎన్నికలకు సిద్ధమైనప్పటికీ నిర్వహణ సాధ్యమయ్యే అవకాశంలేదు. రిజర్వేషన్లు, ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఎన్నికల సిబ్బందికి శిక్షణ వంటి కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుంది. వీటికి కనీసం రెండు నుంచి మూడు నెలల సమయం పట్టే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే 2018లో పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు పదేళ్లపాటు ఒకే రిజర్వేషన్ కొనసాగేలా చట్టం తీసుకొచ్చింది. దాని ప్రకారమే 2019లో ఎన్నికలు నిర్వహించింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అప్పటి సర్కార్ ప్రకటించిన రిజర్వేషన్లు ప్రకారంగానే ఎన్నికల నిర్వహిస్తుందా ..? లేక చట్ట సవరణతో కొత్త రిజర్వేషన్లను ప్రకటిస్తుందా..? అన్నదానిపై అభ్యర్థుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. మరో పక్క బీసీ కుల గణనకు కాంగ్రెస్ ప్రభుత్వం మొగ్గు చూపుతోంది. రాష్ట్రవ్యాప్తంగా కుల గణనకు చాలా సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో ఓ పక్క కుల గణన, మరోపక్క రిజర్వేషన్ల ప్రక్రియ లాంటి కారణాలతో స్థానిక సంస్థల ఎన్నికలకు మరింత సమయం పట్టే అవకాశం కనిపిస్తుంది



## ప్రజాక్షేత్రంలో సేవ చేసే అదృష్టం మరువలేనిది

**ఎంపీపీ సిద్దరాములు**

**రామాయంపేట, జూలై 3 (ప్రజాస్వరం) :** ప్రజాక్షేత్రంలో ప్రజలకు సేవ చేసే అదృష్టం కల్పించడం, గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించడంలో అధికారుల సహకారం మరువలేనిదని ఎంపీపీ సిద్దరాములు అన్నారు. బుధవారం ఎంపీటీసీల పదవీకాలం ముగియడంతో నిజామాపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. మండల ప్రాదేశిక సభ్యులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, ఎంపీటీసీలు మాట్లాడుతూ ఐదేళ్ల పదవీకాలం ఎంతో సంతృప్తినిచ్చిందని జీవితకాలమంతా గుర్తుండిపోతుందన్నారు. ముఖ్యంగా ప్రజాప్రతినిధులు అధికారులకు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరం ఎంపీడీఓ రాజిరెడ్డి ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీలకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీఓ రాజేందర్, ఏపిఓ శ్రీనివాస్, పీఆర్ ఏఈ శరత్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బిక్షపతి, ఐకేపీ ఏపీఎం రామయ్య, కో ఆప్షన్ సభ్యుడు గౌస్, వివిధ గ్రామాల కార్యదర్శులు, మండల ఎంపీటీసీలు పాల్గొన్నారు.



## సేవలే చిరస్థాయిగా నిలుస్తాయి

**నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి**
**జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలకు సన్మానం**

**రామాయంపేట, జూలై 3 (ప్రజాస్వరం) :** పదవిలో ఉన్న కాలంలో ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయంగా మిగిలిపోతాయని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మెదక్ జిల్లాలోని కొల్చారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం పదవీకాలం ముగిసిన జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం సభ్యురాలు ముత్యం గారి మేఘమాల, మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు కొరబోయిన మంజులా కాశీనాథ్ తో పాటు మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులకు ఆత్మీయ వీడ్కోల సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా రాజకీయాలు నేడు సాగుతున్నాయని, అవి బాధాకరమన్నారు. ప్రతి మహిళ విజయం వెనకాల భర్త, కుటుంబం సహకారం ఉందన్నారు. కేసీఆర్ సహకారంతో మహిళలకు 33% రిజర్వేషన్ రాజకీయంగా లభించిందన్నారు. కొల్చారం మండలాన్ని జెడ్పీటీసీ ముత్యం గారి మేఘమాల, ఎంపీపీ అధ్యక్షురాలు కోరబోయిన మంజుల జోడెడ్లు లాగా అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పదవీకాలం ముగిసిన వారికి శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్ సంతోష, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు ఉదయ వేమారెడ్డి, ఎంపీటీసీలు పలంచ అరుణ కృష్ణ గౌడ్, సాయిని భాగ్యలక్ష్మి సిద్ది రాములు, సామల మమత యాదగిరి, గోకని మాధవి రాజా గౌడ్, కవిత, ఆరట్ల ఎల్లయ్య, డిప్యూటీ తహసీల్దార్ నాగవర్ధన్, ఏపీఓ మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండల యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు, మెదక్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కరెంట్ రాజా గౌడ్, ఏడుపాయల దేవస్థానం డైరెక్టర్ కొమ్ముల యాద గౌడ్, చిన్న రాములు, ఎండుగుల కృష్ణ,ఆయా శాఖల అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## వ్యవసాయ పంటలను పరిశీలించిన ఏడీఏ

**రామాయంపేట, జూలై 3 (ప్రజాస్వరం) :** రామాయంపేట వ్యవసాయ డివిజన్ ఏడీఏ వసంత సుగుణ నార్సింగి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని విజృంభణతో పాటు బుధవారం మండల పరిధి గ్రామమైన భీంరావుపల్లిలో క్షేత్ర స్థాయిలో పంటల పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వారం క్రాప్ బుకింగ్ సర్వే పర్యవేక్షణలో భాగంగా గ్రామంలోని ఇరవై సర్వే నంబర్ల పొలాలను పరిశీలించామని తెలిపారు. వరి పంటలు ప్రాథమిక దశలో ఉన్నాయని, నాట్లు వేయడం జరిగిందని అన్నారు. వర్షాభావ పరిస్థితి వల్ల వర్షాధార పంట అయిన పత్తి పంటలో పెరుగుదల లేదని అన్నారు. ఈ పరిస్థితులలో రైతులు నిరాశ చెందవద్దని, సస్య రక్షణ చర్యలు తీసుకోవాలని, తద్వారా పంటలను కాపాడుకోవచ్చని సూచించారు. వర్షాలు బాగా కురుస్తాయని, పంటలు బాగా పండుతాయని అన్న ఆశతో ఉందామని రైతులకు సాంత్వన నిచ్చారు.



## తహసీల్దార్ కార్యాలయం తనిఖీ

**మెదక్, జూలై 3 (ప్రజాస్వరం) :** మెదక్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆర్డీవో రమాదేవి బుధవారం అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధరణి పెండింగ్, ప్రజావాణి దరఖాస్తులు, ఇతర పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్, అర్ఐ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాం..

**ఎంపీపీ మాసుల శ్రీనివాస్**



**రామాయంపేట, జూలై 3 ( ప్రజాస్వరం) :** ఐదు సంవత్సరాల పదవీకాలంలో చేగుంట మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశామని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. సుమారు ఏడు కోట్ల రూపాయల నిధులతో గ్రామాల్లో పనులు చేపట్టామని, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. నేటితో ఎంపీటీసీ పదవీకాలం ముగిసినందున బుధవారం చేగుంట మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చిన్నారెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అధ్యక్షతన మండలంలోని ఎంపీటీసీలను ఘనంగా సన్మానించారు. పదవీకాలం ముగిసిన ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ఎంపీపీ ఉపాధ్యక్షులు మున్నూరు చంద్రం, ఎంపీటీసీలు అయిత వెంకటలక్ష్మి, గాండ్లలత, నవీన్, భక్కి లక్ష్మి, రమేష్ చంద్ర, కవిత, గణేష్, భాగ్యమ్మ, శ్రీనివాస్, శోభ, శంభుని రవి, తోపాటు కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ అలీ ను ఎంపీడీవో చిన్నారెడ్డి తో పాటు మండలంలోని వివిధ శాఖల అధికారులు శాలువాలతో ఘనంగా సన్మానించారు, అనంతరం ఎంపీపీ మాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో ఐదు సంవత్సరాల పదవి కాలంలో అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. మండలంలో ఏడు కోట్ల రూపాయల నిధులు కేటాయించి సీసీ రోడ్లు, మురుగు కాలువలు నిర్మాణంతో పాటు నీటి సమస్య లేకుండా బోరు మోటార్లు బిగించామని తెలిపారు, కార్యక్రమంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, ఎంపీపీ ఉపాధ్యక్షులు మున్నూరు చంద్రం, ఎంపీడీవో చిన్నారెడ్డితోపాటు వివిధ గ్రామాల ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.





## సేవల్లో రెడ్ క్రాస్ ముందంజ

**దక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్, జూలై 3 (ప్రజాస్వరం):** రాష్ట్రంలో సేవా కార్యక్రమాల్లో రెడ్ క్రాస్ ముందంజలో ఉందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ అజయ్ మిశ్రాతోపాటు సభ్యులు కలెక్టర్ రాహుల్ రాజ్‌ను కలిశారు. రెడ్ క్రాస్ కార్యకలాపాలపై చైర్మన్ జిల్లా కలెక్టర్ తో చర్చించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ రాష్ట్ర చైర్మన్ అజయ్ మిశ్రా మాట్లాడుతూ... సేవా కార్యక్రమాల్లో రెడ్ క్రాస్ సంస్థ ముందు వరసలో దూసుకు పోతుందని అన్నారు. ప్రసుతం 57 వేల సభ్యులున్న రెడ్ క్రాస్ పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. జిల్లా కమిటీతో ప్రత్యేక సమావేశమై భవిష్యత్తులో చేపట్టాల్సిన సేవా కార్యక్రమాల పై విస్తృత చర్చ జరిపారు.

రాష్ట్రంలో మూడు ఆసుపత్రులు, 8 రక్తనిధి కేంద్రాలు, 157 సిబ్బందితో నడుస్తున్నాయని అన్నారు. తలసేమియా రోగులకు ఆరోగ్యశ్రీ రెడ్ క్రాస్ ఉచిత పరీక్షలు మందులను అందజేయటమే కాక భోజన వసతి కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వపరంగా కొంత నిధులు సమకూరుస్తే ఆసుపత్రుల సంఖ్య పెంచి పేద రోగులకు మరింత వైద్యం ఉచితంగా అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ లైన్స్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర మేనేజ్మెంట్ సభ్యులు సింగం శ్రీనివాస్ రావు, యాదగిరి, డిజి శ్రీనివాస్ శర్మ, కైలాసం, దామోదర్ రావు, మద్దెల సత్యనారాయణ, శేష చారి, ప్రభు రెడ్డి సుజాత, భాగ్యరేఖ తదితరులు పాల్గొన్నారు.



## చట్టాలపై అవగాహన అవసరం

**ఎస్పీ బాలస్వామి**

**మెదక్, జూలై 03 (ప్రజాస్వరం) :** చట్టాలపై పోలీసు అధికారులు, సిబ్బందికి అవగాహన ఉండాలని ఎస్పీ బాలస్వామి అన్నారు. మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ బాలస్వామి జిల్లా సిబ్బందికి కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం – 2023 పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలస్వామి మాట్లాడుతూ... బ్రిటిష్ కాలం నాటి ఐపీసీ, సీఆర్పీసీ, ఐఈఏ చట్టాలను కాలానికి అనుగుణంగా మార్పు చేసి కొన్ని చట్టాలను సవరణ చేసిన సంగతి అందరికీ తెలిసిందేనని అన్నారు. జిల్లాలోని పోలీస్ అధికారులకు నూతన చట్టాలపై అవగాహన కల్పించే విధంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఈ కొత్త చట్టాలైన పుస్తకాలను పంపిణీ చేస్తుందని అన్నారు. కొత్త చట్టాల గురించి ప్రతి ఒక్క పోలీస్ అధికారి, సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కొత్త చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉన్నప్పుడే సమర్ధవంతంగా విధులు నిర్వహించగలని, కొత్త చట్టాలపై అవగాహణ రావాలంటే నేర్చుకోవాలనే తపన మనలో ఉన్నప్పుడే సాధ్యం అవుతుందని ఆయన అన్నారు.

## ఎస్సై సుభాష్ గౌడ్‌కు సన్మానం



**మనోహరాబాద్, జూలై 03 (ప్రజాస్వరం) :** మనోహరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్సై సుభాష్ గౌడ్‌ను బుధవారం మండల మైనార్టీ నాయకులు ఎండీ జావీద్, ఇర్ఫాన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఐ సుభాష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల సహకారం ఉన్నంత వరకు మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపడతామన్నారు.




## ఇద్దరు ఫారెస్ట్ రేంజ్ అధికారుల సస్పెన్షన్

**వికారాబాద్, జూలై 03 (ప్రజాస్వరం) :** వికారాబాద్ జిల్లాలో ఇద్దరు ఫారెస్ట్ రేంజ్ అధికారులను బుధవారం ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. తునికకాకు (పొగాకు ను బీడీలుగా తయారు చేసే ఆకు) వ్యవహారం లో అవకతవకలు జరిగాయన్న పిర్యాదుపై గత నెల రోజులుగా విజిలెన్స్ అధికారులు దర్యాప్తు చేశారు. 2023-2024 సంవత్సరానికి గాను తునికాకు సేకరించిన కూలీలకు బోనస్ గా చెల్లింపునకు అటవీ శాఖ వికారాబాద్ రేంజ్ కు రూ. 7లక్షలు, తాండూర్ రేంజ్ కు రూ. 8 లక్షలు మంజూరు చేయగా లబ్ధిదారులకు కూలీలకు డబ్బులు పంపిణీ చేయకుండా ఫారెస్ట్ రేంజ్ అధికారులు దుర్వినియోగం చేసినట్లు తెలిసింది. బోనస్ నిధుల్లో 90 శాతం నిధులు పక్కదారి పట్టాయని విజిలెన్స్ అధికారులు గుర్తించారు. దీంతో ఇందుకు బాధ్యులుగా వికారాబాద్ అటవీ శాఖ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరుణ, తాండూర్ ఫారెస్ట్ అరేంజ్ ఆఫీసర్ శ్యాంసుందర్ ను సస్పెండ్ చేస్తూ అటవీ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.




# జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం..

- పెండింగ్ పనులను త్వరలో పూర్తిచేస్తాం..
- రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తొద్దు
- వ్యవసాయ మార్కెట్ పాలక మండలి అండగా ఉండాలి
- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలి ప్రమాణ స్వీకారం

**వికారాబాద్, జూలై 03 (ప్రజాస్వరం) :** కోట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ పదవీ ప్రమాణ స్వీకారం బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వికారాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, తాండూరు శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి , శాసనమండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి హాజరయ్యారు జన సందోహం మధ్య భారీ ర్యాలీ అనంతరం చైర్మన్ గా గడ్డకింది అంజయ్య, వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, సభ్యుల ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం సభను ఉద్దేశించి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ రెండు జోడెద్దులాంటివని అన్నారు. నూతన పాలక మండలిగా ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులు రైతులకు చేదోడు, వాదోడుగా ఉండాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పని చేయాలని కోరారు. వికారాబాద్ ఎమ్మెల్యే గా రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గా జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం అని అన్నారు. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కోరిక మేరకు కోట్ పల్లి మండల కేంద్రంలో త్వరలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా త్వరలో అసంపూర్తిగా పెండింగ్ లో ఉన్న రోడ్డు పనులు ప్రారంభిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రంను అప్పుల కుప్పగా మార్చింది, అయిన ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తామని తెలిపారు. మనందరం కలిసి రేవంత్ రెడ్డికి అడ్డంగా ఉండాల్సిన అవసరం ఉంది అని అన్నారు. పదేళ్ల బీఆర్ ఎస్ పాలనలో ఒక్క కల్వకుంట్ల కుటుంబం మాత్రమే బాగుపడింది అన్నారు.

శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ .. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జిల్లాలోనే మొట్ట మొదటిగా కోట్ పల్లి పాలకమండలి ప్రమాణ స్వీకారం చేయడం సంతోషంగా ఉంది అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ అనేది పదవి కాదు, ఇది ఒక్క భాధ్యత గా పాలక మండలి గుర్తు పెట్టుకుని బాధ్యత గా పని చేయాలని అన్నారు. ఇప్పటి వరకు రాజకీయ నాయకులుగా ఉన్న పాలకమండలి సభ్యులు ఈ రోజు నుంచి రైతు నాయకులు మీకు సేవలు అందిస్తారు అని పేర్కొన్నారు. రైతులకు మంచి చేయడంలో సభ్యులు ఎవ్వరు కూడా పార్టీలు చూడకూడదు అన్నారు. చాలా రోజుల నుంచి పెండింగ్ లో ఉన్న రుణమాఫీ ఇప్పుడు నూతన పాలకమండలి సభ్యులు పదవిలో ఉన్నప్పుడు మన ప్రభుత్వం చేస్తుందని అన్నారు. గృహ జ్యోతి, ఉచిత గ్యాస్ సిలిండర్, ఆరోగ్య శ్రీ, ఉచిత బస్సు ఇప్పటికే అమలు చేస్తున్నామని అన్నారు. త్వరలో మిగిలిన గ్యారెంటీ లు అమలు చేస్తామని తెలిపారు.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నేరవేర్చడం జరుగుతుందని, ఆగస్టు లో రైతు రుణమాఫీ చేస్తామని అన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని, అన్ని స్థానాల్లో మనమే గెలవాలి అన్నారు. నూతన పాలక మండలి సభ్యులు రైతులకు మంచి సేవ చేసి మంచి పేరు సంపాదించాలని అన్నారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు , చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ..

**వికారాబాద్, జూలై 3 (ప్రజాస్వరం) :** పేదింటి ఆడపడుచుల కుటుంబాల్లో కళ్యాణకాంతులు నింపేందుకు ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా కోటపల్లి సమీపంలోని డిఎంఆర్ ఫంక్షన్ హాల్ బుగ్గపూర్ లో కోటపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన 58 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి అందజేశారు. అనంతరం కోటపల్లి పోలీస్ స్టేషన్ కు , ధరూరు సీఐ కార్యాలయాల నిర్మాణానికి స్థలాలను కేటాయించేందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులుపాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో సమూల మార్పులు

- పిల్లలకు ఆటలు, పాటలతోపాటు ప్రాథమిక విద్య బోధించాలి
- శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ



**వికారాబాద్, జూలై 3 (ప్రజాస్వరం) :** అంగన్వాడీ కేంద్రాల్లో సమూల మార్పులు తీసుకు వస్తున్నట్లు, అంగన్వాడీల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ తెలిపారు. బుధవారం వికారాబాద్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అంగన్వాడీలలో అందిస్తున్న పౌష్టిక ఆహారం, పూర్వ ప్రాథమిక పాఠశాలలో చిన్నపిల్లలకు బోధించే పాఠ్య ప్రణాళిక, ఆటపాటలపై సీడీపీవోలు, సూపర్వైజర్లతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి ప్రత్యేక కార్యదర్శి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్వాడిలలో గతంలో మాదిరిగా కాకుండా పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా పిల్లలకు ఆటలు, పాటలతో పాటు ప్రాథమిక విద్యగా బోధనలు గావించాలన్నారు. షామ్ (అతి తీవ్ర లోప పోషణ) మామ్ (తీవ్ర లోప పోషణ) పిల్లలను గుర్తించి వారికి వారికి కావలసిన పౌష్టిక ఆహారంతో పాటు బాలామృతాన్ని పిల్లలకు కచ్చితంగా ఇచ్చే విధంగా చూడాలన్నారు. గ్రామాల వారిగా ఆశ, అంగన్వాడీ, ఏఎన్ఎంలతో పాటు రాష్ట్రీయ బాల స్వాత్యా బృందాలతో కలిసి అంగవైకల్యం, బుద్ధి మాంద్యం పిల్లలను గుర్తించి 21 రకాల వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో 1079 మంది అంగవైకల్యం గలవారుగా నమోదు చేసుకోవడం జరిగిందని, నెల రోజులలోపు సదరం క్యాంప్ లను నిర్వహించి గుర్తింపు కార్డులను అందజేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అంగవైకల్యంతో కూడుకున్న వ్యక్తులకు ఖాళీలను గుర్తించి రిజర్వేషన్ల ప్రాతిపదికన అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆమె తెలిపారు. బుద్ధి మాంద్యం, బదిరుల సౌకర్యార్ధ నిమిత్తం మండల కేంద్రాల్లో భవిత కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా హైదరాబాద్ కేంద్రంగా బుద్ధి మాంద్యం పిల్లలకు ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసి శిక్షణతో పాటు పునరావాసాన్ని కల్పించడం జరుగుతుందని అన్నారు. అనంతరం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్నేపల్లి, శివ రెడ్డి పేటలోని అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి ప్రత్యేక కార్యదర్శి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు అభ్యసిస్తున్న పాఠ్యాంశాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ, ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ సుధీర్, డీఆర్ డి ఓ శ్రీనివాస్, డీఎంహెచ్ఓ పల్వాన్ కుమార్, డిసిహెచ్ఎస్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ డిడబ్ల్యుఓ వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

## రామ్మోహన్‌రెడ్డికి చాన్స్..!

**కేబినెట్‌లోకి పరిగి ఎమ్మెల్యేకు అవకాశం?**



**వికారాబాద్, జూలై 3 (ప్రజాస్వరం) :** రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో భాగంగా రాష్ట్ర మంత్రిగా వికారాబాద్ జిల్లా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేరును ఢిల్లీ పెద్దలు పరిశీలిస్తున్నట్లు సమాచారం. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న రామ్మోహన్ రెడ్డి రెండుసార్లు పరిగి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులుగా అనుభవం కలిగిన రామ్మోహన్ రెడ్డికి మంత్రి పదవి దక్కుతోందన్న సమాచారంతో వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడు, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న రామ్మోహన్ రెడ్డి 2014 లో పరిగి ఎమ్మెల్యేగా గెలిచి పార్టీ మారలేదు. బీఆర్ఎస్ నాయకులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా పార్టీ వీడకుండా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ బలోపేతానికి కృషిచేశారు. ఒకే ఒక్క ఎమ్మెల్యేగా ఉండి కాంగ్రెస్ కోసం ప్రజల కోసం కొట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో మంచి గుర్తింపు ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం రామ్మోహన్ రెడ్డి పేరు ఢిల్లీకి పంపినట్టు తెలుస్తోంది. కచ్చితంగా మంత్రివర్గంలో రామ్మోహన్ రెడ్డి కి స్థానం లభిస్తుందని పరిగి నియోజకవర్గం కాంగ్రెస్ నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఒక వేళ రామ్మోహన్ రెడ్డి కి మంత్రిగా అవకాశం లభిస్తే 1994 తరువాత పరిగి నియోజకవర్గం కు రాష్ట్ర మంత్రి పదవి దక్కినట్లవుతుంది. 1993 లో పరిగి నుండి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం లో కమతం రాంరెడ్డి రెవెన్యూ మంత్రి గా కొనసాగారు. దీంతో 30 ఏళ్ల తరువాత తిరిగి పరిగి నియోజకవర్గంకు మంత్రి పదవి దక్కినట్లవుతుంది. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నాటి పరిగి ఎమ్మెల్యే హరీశ్వర్ రెడ్డి డిప్యూటీ స్పీకర్ గా పని చేశారు.



## సీసీ రోడ్డు పనులు ప్రారంభం..

**మేడ్చల్, జూలై (ప్రజాస్వరం) :** మేడ్చల్ మున్సిపాలిటీ 17వ వార్డులో సీసీ రోడ్డు పనులను మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ్మా రెడ్డి, 17వ వార్డు కౌన్సిలర్ అత్వెల్లి అర్చన సందీప్ గౌడ్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మేడ్చల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ్మా రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు అత్వెల్లి సందీప్ గౌడ్, వార్డ్ అధ్యక్షులు నాచారం మహేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సాయి కమల్ గౌడ్, షేక్ ఇబ్రహీం, మల్లేష యాదవ్, ఫెరోజ్ ఖాన్, ఇర్ఫాన్, మామిండ్ల మల్లేష్, లక్ష్మి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులకు సత్కారం

**సంగారెడ్డి / హత్నూర, జూలై 3 (ప్రజాస్వరం):** హత్నూర మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీల, సర్పంచులకు పదవీకాలంతో ముగియనుండడంతో హత్నూర మండల్ ప్రజా పరిషత్ సాధారణ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి హాజరై మాట్లాడారు. రాజకీయంగా పదవిలో కొనసాగిప్పుడు మనం చేసిన మంచి పనులు గుర్తుకు వస్తాయని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఎన్నో పనులు జరిగాయని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ మాజీ రాష్ట్ర వెల్బర్ బోర్డ్ చైర్మన్ ఉమ్మన్నగారి దేవేందర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ నర్సింహులు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు రాజేందర్, కో ఆప్షన్ మెంబర్ రహు బాయ్, సొసైటీ డైరెక్టర్ దామోదర్ రెడ్డి, జెడ్పిటిసిఆంజనేయులు గౌడ్, బుచ్చిరెడ్డి, కిషన్ రావు, ఎంపీడీవో, ఏపీవోలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాల నిర్మూలనకు కృషి చేయాలి

- జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ సుధీర్

**వికారాబాద్, జూలై 3 (ప్రజాస్వరం) :** మత్తు పదార్ధాల నిర్మూలనకు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ సుధీర్ కుమార్ అన్నారు. గంజాయి పండించే వారికి ప్రభుత్వ పథకాలు వర్తించవని స్పష్టంచేశారు. బుధవారం వికారాబాద్ జిల్లా ఎక్సైజ్, విద్యాశాఖ, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్, రెవెన్యూ, అగ్రికల్చరల్, పోలీస్, వివిధ శాఖల అధికారులతో మత్తు పదార్థాల నివారణ, పండించడం, రవాణాపై తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లాలో పూర్తిగా మత్తు పదార్థాలను నిర్మూలించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థల నందు యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి విద్యార్థులలో మత్తు పదార్థాలపై, వాటి వల్ల కలుగు అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి కమిటీల నందు పోలీసులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రుల భాగస్వామ్యంతో ఐదుగురికి తక్కువ కాకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. గంజాయి నిర్మూలనకై ప్రత్యేకంగా ర్యాలీలు, వ్యాసరచన పోటీలు, డాన్స్ పోటీలు నిర్వహిస్తూ అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థుల హాస్టల్లో నందు ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తూ తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలని సూచించారు.

జిల్లా అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ,. గంజాయి వినియోగదారులకు కౌన్సిలింగ్ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. రైతులు గంజాయిని పండించినట్లయితే ప్రభుత్వ పరంగా వచ్చే లబ్ధి చేకూరదని, కేసులు నమోదు అవుతాయని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ అధికారులు గ్రామాలలో అవగాహన సదస్సులు ఏర్పాటుచేసి రైతులకు చైతన్య పరచనున్నట్లు తెలిపారు. సమాజంలో తల్లిదండ్రులు, పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి కార్యక్రమాలపై, వారి దినసరి చర్యలపై పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు. సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, డిప్యూటీ డీఎంఅండ్ ఎచ్ ఓ జీవ రాజ్, అబ్కారి శాఖ సుపరింటెండెంట్ శ్రినివాష్ రెడ్డి, సీఐ వెంకటేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రూ. 30 లక్షలతో అభివృద్ధి పనులు

**సంగారెడ్డి / జిన్నారం (ప్రజాసర్వం) :** జిన్నారం మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్, ఎంపీడీవో అరుణ శంకుస్థాపన చేశారు. రూ. 30 లక్షల నిధులతో జిన్నారం, వావిలాల, చౌదరిగూడెం, కొర్లకుంట, మాదారం, కొడకంచి, మంగంపేట్, ఉట్ల రాలకత్వ, శివానగర్, అందూర్, ఇమామ్ నగర్ గ్రామాలలో పనులు చేపట్టనున్నారు. ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశామన్నారు. మరో పది రోజుల్లో మూడు కోట్ల నిధులతో జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ చేత అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. జిన్నారం మండలం మరింత అభివృద్ధిలోకి తీసుకెళ్లడానికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగు రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆందూర్ సత్యనారాయణ. జయప్రకాష్, రాజు గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్, మాజీ ఉప సర్పంచ్‌లు జింకల రవి, రమేష్, రవి గౌడ్. గ్రామ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే




**వికారాబాద్, జూలై 3 (ప్రజాస్వరం) :** తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి బుధవారం తాండూరు మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో అంగన్వాడీ భవనం, డ్వాక్రా భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమళ్, స్థానిక కౌన్సిల్ సంగీత ఠాకూర్ తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, డ్వాక్రా గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

**ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ**

తాండూరు మున్సిపల్ పరిధిలో వార్డు నెంబర్ 14 లో ఎస్సీ కార్పొరేషన్, స్ఫూర్తి రూరల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో మూడు నెలలు ఉచిత శిక్షణ పూర్తి చేసుకున్న 60 మంది ఎస్సీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు - సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమళ్, స్థానిక కౌన్సిలర్ యం.ఎ బాంబినా, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోస్సేస్, వేణు గోపాల్ రెడ్డి స్ఫూర్తి రూరల్ డెవలప్మెంట్,స్థానిక కౌన్సలర్లు, నాయకులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by Puram Maheshwar, Printed at Hari Hara Art Printers, H.No.6-1,85, Toopran, Medak (Dist) Telanagana 502336.
Published at H.No. 4-50/18, Kallakal (Vill), Kallakal (Po), Manoharabad (M), Medak (Dist), Telangana 502336. Editor Puram Maheshwar. RNI No. TELTEL/2006/17154